**పత్రికాప్రకటన**

**22.05.2025**

# మేడ్చల్, శామీర్ పేట్, ఫ్యూచర్ సిటీ మెట్రో రైల్ డీపీఆర్ లు తయారు చేయబడ్డాయి

## ఫేజ్ -2(బి) పై ఎటువంటి సందిగ్ధతా లేదు

## స్పష్టం చేసిన మెట్రో ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి

మేడ్చల్, శామీర్ పేట్, ఫ్యూచర్ సిటీ మెట్రో రైల్ డీపీఆర్ ల రూపకల్పన విషయంలో ఒక పత్రికలో ఈ రోజు (గురువారం) వచ్చిన వార్తలో వాస్తవం లేదని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. మెట్రో రెండో దశ(బి)కి సంబంధించిన డీపీఆర్ లు పూర్తి స్థాయిలో తయారయ్యాయని, వీటిని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ బోర్డు ఈ నెల 8 వ తేదీ (08.05.2025)న ఆమోదించిందని ఆయన స్పష్టం చేశారు. ఇప్పుడు డీపీఆర్ లు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం లభించే వరకు వీటికి సంబంధించిన కొన్ని అంశాల విషయంలో గోప్యత పాటించాల్సి ఉంటుందని, అందువల్ల పూర్తి వివరాలు అందించలేక పోతున్నామని అయన అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు జేబీఎస్ ను ఒక అంతర్జాతీయ హబ్ గా తీర్చిదిద్దడంతో పాటు డీపీఆర్ లో పలు అంశాలను పొందుపరిచామని తెలిపారు. రు.19,579 కోట్ల అంచనా వ్యయంతో 86.1 కి.మీ పొడవు గల జేబీఎస్-మేడ్చల్, జేబీఎస్-శామీర్ పేట్, ఎయిర్ పోర్ట్ ఫ్యూచర్ సిటీ మెట్రో ఫేజ్-II (బి) కారిడార్ల ప్రతిపాదనలతో డీపీఆర్ లను పూర్తి చేయడం జరిగిందని అయన వెల్లడించారు.

జేబీఎస్ స్టేషన్ - మేడ్చల్ మార్గం 24.5 కిలోమీటర్లు, 18 స్టేషన్లతో పూర్తి ఎలివేటెడ్ కారిడార్ గా ఉంటుందని తెలిపారు. అలాగే జేబీఎస్ స్టేషన్ - శామీర్‌పేట్ మార్గం 22 కిలోమీటర్ల కారిడార్ 14

స్టేషన్లతో నిర్మాణం అవుతుందని చెప్పారు. ఈ మార్గం 20.35 కి. మీ ఎలివేటెడ్ గాను, 1.65 కిలోమీటర్లు భూగర్భ మార్గం గాను ఉంటుందన్నారు. హకీంపేట విమానాశ్రయం సమీపంలో ఈ భూగర్భ మార్గం ఉంటుందని మెట్రో ఎండీ చెప్పారు.

ఆర్జీఐఏ-ఫ్యూచర్ సిటీ (స్కిల్ యూనివర్సిటీ) 39.6 కిలోమీటర్లుండగా దీనిలో ఎయిర్ పోర్ట్ నుండి 1.5 కి.మీ భూగర్భ మార్గం గాను; 21 కి. మీ ఎలివేటెడ్ గాను, 17 కి.మీలు ఎట్ గ్రేడ్ గాను ఉంటుందన్నారు. ఇది శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి పెద్ద గోల్కొండ, రావిర్యాల్ మీదుగా స్కిల్స్ యూనివర్సిటీ వరకు ఉంటుందని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, ఇతర రాష్ట్రాలలో మెట్రో రైల్ నిర్మాణ అంచనాలు, హైదరాబాద్ లో ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని రెండవ దశ (బి) డీపీఆర్ లను సమగ్రంగా రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ డీపీఆర్ లను ఆమోదించి, కేంద్రానికి సమర్పించాక పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఆయన తెలిపారు.

---0---

**Press Release**
**22.05.2025**

## Medchal, Shameerpet, Future City Metro Rail DPRs Prepared

## No Ambiguity on Phase-2(B), clarified Metro MD Shri NVS Reddy

Hyderabad Airport Metro Limited (HAML) Managing Director Shri NVS Reddy stated that there is no truth in the news published in a newspaper today (Thursday) regarding incomplete preparation of DPRs for Medchal, Shameerpet, and Future City Metro Rail project. He clarified that the DPRs related to Metro Phase-2(B) have been fully prepared and approved by the Hyderabad Airport Metro Limited Board on May 8, 2025 (08.05.2025). He mentioned that the DPRs are currently under government review. He said that confidentiality needs to be maintained on certain aspects related to these until the state government approval is received, and therefore, full details cannot be provided at this time. He stated that several aspects have been included in the DPR, along with transforming JBS into an international hub as per the directions of the Honourable Chief Minister Shri Revanth Reddy.

He revealed that the DPRs have been completed with proposals for JBS-Medchal, JBS-Shameerpet, and Airport - Future City Metro Phase-II (B) corridors, spanning 86.1 km with an estimated cost of ₹19,579 crore.

He mentioned that the JBS Station - Medchal route will be a fully elevated corridor of 24.5 kilometers with 18 stations. He also stated that the JBS Station - Shameerpet route will be a 22-kilometer corridor with 14 stations. This route will be 20.35 km elevated and 1.65 km underground. The Metro MD said that the underground route will be near Hakimpet Airport.

RGIA-Future City (Skill University) is 39.6 kilometers, of which 1.5 km will be underground from the airport, 21 km elevated, and 17 km at grade. He stated that it will be from Shamshabad International Airport to Skills University via Pedda Golconda and Raviryala ORR exits. He clarified that the second phase (B) DPRs have been comprehensively prepared and submitted to the state government, keeping in view the central government guidelines, metro rail construction estimates in other states, and traffic needs of Hyderabad city. He stated that full details will be given once the state government approves the DPRs and submits the proposal to the central government.

---